https://epaper.eenadu.net

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కుల్ని మంగళవారం రెండు గ్రామాల్లో పంపిణీ చేశారు. పెనుమూలిలో వేమూరి వెంకటకృష్ణారావుకు రూ.86,380, మంచికలపూడిలో ఇద్దరికి 31 వేలు, 63,742 విలువైన చెక్కుల్ని అందజేశారు. తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మరీదు రాము, యేమినేని కోటేశ్వరరావు, రమేష్, పెనుమూలిలో నందిపాటి జోగారావు, రషీద్, రాజశేఖర్, మద్దుకూరి శ్రీనివాసరావు తదితరులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనలు: మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నీరుకొండ బీసీ ఏరియాలో వ్యర్థాలు తిష్ఠ వేశాయి. స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యసాయి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పూడిక తీయించారు. ★ నూతక్కి రామాలయం వీధిలో డ్రైనేజీ స్తంభించిందని స్థానికులు తెలుపగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణ్ స్పందించి శుభ్రం చేయించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ అడ్డరోడ్డు సమీపంలో ప్రధాన కూడలి వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా తాడికొండ ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి అనిల్ దృష్టికి తీసుకువెళ్లగా.. స్పందించి సిబ్బందితో తొలగింపజేశారు.

జీవామృతం తయారీపై అవగాహన

కాకుమాను, న్యూస్‌టుడే: ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు మినుము, పెసర పంటలను సాగు చేయాలని, అదనపు డీపీఎం సత్యనారాయణ, ఏవో సుధాకర్ సూచించారు. కొమ్మూరు, గార్లపాడులలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జీవామృతం తయారీపై అవగాహన కల్పించారు.

శుద్ధజల కేంద్రం తెరిపించరూ..

పెనుమూలి (దుగ్గిరాల), న్యూస్‌టుడే: పెనుమూలిలో గతంలో సీసీఎల్ ఆధ్వర్యంలో నిర్మించిన శుద్ధ జలకేంద్రం నాలుగు రోజులుగా మూత పడింది. నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. మరమ్మతుల నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేశామని బుధవారం ఉదయం 10 గంటల నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

వ్యాక్సిన్లతో ఆరోగ్యానికి రక్షణ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: వ్యాక్సిన్లు ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తాయని పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఇందిర అన్నారు. మంగళవారం స్థానిక గణేష్‌పురంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మెగా వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమం జరుగుతోందని అన్నారు. ధనుర్వాతం, కోరింతదగ్గు వంటి వ్యాధుల్ని వ్యాక్సిన్‌తో అరికట్టవచ్చన్నారు.

దృష్టిసారించండి.. తిప్పలు తప్పించండి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రాజుపాలెం, పాలపర్రు, వరగానిలలోని దళిత కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యంలో మంగళవారం ఆయా గ్రామాల స్వర్ణ గ్రామం కార్యాలయాలలో అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. రాజుపాలెంలో వాడుక నీటి చెరువును నింపాలని, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని, డ్రెయిన్లు నిర్మించాలని కోరారు. పాలపర్రు ఎస్సీ కాలనీలో శివారు ప్రాంతాలకు తాగునీరు అందించాలని, వరగాని ఎస్సీ కాలనీలో శ్మశానవాటికకు అదనంగా స్థలం కేటాయించాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటశివరావు, నాయకులు రాజేంద్ర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: పొనుగుపాడు గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కె. కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, వలి, సాగర్ తదితరులు సచివాలయ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. శ్మశానవాటిక ప్రహరీ, కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయాలని, గుంటూరు-కర్నూలు రహదారి నుంచి గ్రామంలోకి వచ్చే రోడ్డు వేయాలని కోరారు.

ప్రారంభానికి ఎదురుచూసీ..చూసీ..

నిరుపయోగంగా నిడుముక్కల పీహెచ్‌సీ

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తైనా ప్రారంభానికి నోచుకుని దుస్థితి. ఈ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.45 కోట్లు నిధులు మంజూరు చేసింది. పనులు పూర్తయి ఏడాది దాటినా ఇప్పటి వరకు ప్రారంభం జరగలేదు. బిల్లులు పడకపోవడంతో కాంట్రాక్టర్ ఆ భవనానికి తాళాలు వేసి తన దగ్గరే పెట్టుకున్నట్లు సమాచారం. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే తాడికొండ, నిడముక్కల, మోతడక, లచ్చన్నగుడిపూడి గ్రామాలలో సుమారు 35,000 మందికి సేవలు అందనున్నాయి. మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యం కేంద్రమే ప్రజలకు దిక్కయ్యింది. నిడుముక్కల ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన మెడికల్ సిబ్బంది సైతం ప్రస్తుతం పొన్నెకల్లులోనే విధులు నిర్వహిస్తున్నారు. వైద్య ఉపకరణాలు సైతం అందలేదు. భవనం వాడకంలో లేకపోవడంతో ఆ ప్రాంగణంలో విపరీతంగా పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. పందికొక్కులు అడుగు భాగాన ఉన్న మట్టిని తవ్వేస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పీహెచ్‌సీని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

తాళాలు వేసి ఉన్న కేంద్రం

ఈ సమస్యను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు భార్గవ్ దృష్టికి తీసుకువెళ్లగా నిడుముక్కల ఆరోగ్య కేంద్రం ప్రారంభంపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని త్వరలో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. తాడికొండ ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ రాజశేఖర్ మాట్లాడుతూ నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టర్‌కు నిధులు అందించి ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలకు అందిస్తామని తెలియజేశారు.

ఇక్కడా ఇంతే.. గత వైకాపా ప్రభుత్వంలో ఇదే తరహాలో నిర్మించిన తాడికొండలోని అగ్రిటెక్ ల్యాబ్ కూడా ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడి రైతు సేవా కేంద్రాలు, సచివాలయ భవన నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడంతో మరమ్మతులకు గురవుతున్నాయి. గోడలకు పగుళ్లు ఏర్పడి, గచ్చు కుంగిపోవడంతో విధులు నిర్వహించేందుకు సిబ్బంది సైతం జంకుతున్నారు.

ఉద్యోగ మేళా నేడు

పుల్లడిగుంట (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పుల్లడిగుంట ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉద్యోగ మేళాకు యువకులు హాజరు కావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సంజీవరావు మంగళవారం తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. 45 కంపెనీల ప్రతినిధులు వస్తున్నారని తెలిపారు. వివరాలకు నంబర్ 7731982861కు సంప్రదించవచ్చని చెప్పారు.

డాక్యుమెంట్స్ పోయినవి

షేక్ మొహమ్మద్ అసద్ అను నాకు చెందిన ఆస్తికి సంబంధించి నల్లపాడు యస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడిన లింకు డ.నెం. 3576/2000రు గల ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ కాపీలు నిమిత్తం నేను పేరేచర్ల సెంటర్ నందు జిరాక్స్ సెంటరుకు వెళ్ళగా మార్గం మధ్యలో పోయినవి. తరువాత ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు అందజేయవలసినదిగా కోరుచున్నాము.

✆ 99899 62380

పంటలలో తేమను కాపాడుకోవడం కీలకం

తాడికొండ, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎల్‌నినోపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను బండారుపల్లి, లాం గ్రామాలలో లాం ఫాం శాస్త్రవేత్తలు మంగళవారం అవగాహన కల్పించారు. ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త కిషోర్‌బాబు, కలుపు విభాగం ప్రధాన శాస్త్రవేత్త ప్రతిభామ్రీ, కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త వి.వి.ఎస్.గోపాలస్వామి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పంట తొలిదశలోనే బెట్టను తట్టుకోవడానికి ఎరువులను పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని, పంటలలో తేమను నిలుపుకోవాలని సూచించారు. లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అపరాల సాగు ఉత్తమం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: పెదవడ్లపూడి ఉన్నత వాహిని కింద సాగు జరిగే కంఠంరాజుకొండూరు, పెనుమూలి, చిలువూరులలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అపరాల సాగు ఉత్తమమైన ఎంపిక అని ఏడీవో విజయ్‌బాబు చెప్పారు. మంగళవారం కంఠంరాజుకొండూరులో జరిగిన సమావేశంలో ఏడీఏ, జలవనరులశాఖ హైలెవల్ ఛానల్ ఏఈ సుభాషిణి మాట్లాడారు. మాట్లాడుతూ ప్రస్తుతం పశ్చిమడెల్టాకు 2600 క్యూసెక్కులు మాత్రమే నీరిస్తున్నారని అన్నారు. పెదవడ్లపూడి ఉన్నత వాహినికి ఎత్తిపోతల ద్వారా ఇద్దామంటే నీరు ఎక్కడం లేదని చెప్పారు. వరి పంటకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. ఏఈవో ప్రజ్ఞాన్‌బాబు, వ్యవసాయ సహాయకులు ఉన్నారు. అంతకు ముందు మోరంపూడి, పేరకలపూడిలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏడీఏ నిర్వహించారు. వరిలో సూక్ష్మధాతువులైన ఇనుము, జింక్ లోపాల నివారణ చర్యలను వివరించారు.

Before the Court of Hon'ble Prl. Civil Judge (Junior Division) cum Judicial Magistrate of First Class at : Vijayawada.
CC: 08/2018

Between:
Pulipati Narasimha Rao ... Complainant
And
Putta Venkateswara Rao ... Accused
To
Putta Venkateswara Rao, S/o. Seetharamaiah, Hindu, aged about 45 Years, Door No: 9-60-3, Nehrubomma Centre, Ganapathi Rao Road, Kothapet, Vijayawada - 1 (Now he is Residing at 2-37, Near Bhavanarushi Swamy Temple, Atmakuru (V), Mangalagiri (M), Guntur District)

NOTICE OF PROCLAMATION U/S 82 of CRPC and 84 of BNSS

Under the Orders of the Hon'ble Prl. Civil Judge (Junior Division) cum Judicial Magistrate of First Class at : Vijayawada. That a Complaint was Registered under above CC No:- 08/2018 U/s 138 of NI Act 1881 this is bring to the notice that sri Putta Venkateswara Rao, S/o. Seetharamaiah, D.No 9-60-3, Nehru Bomma Center, Ganapathi Rao Road, Kothapet, Vijayawada-1 Now he is residing at D.No. 2-37, Near Bhavanarushi Swamy Temple, Atmakuru (V), Mangalagiri (M), Guntur District. Do hereby Instruct that you are not attending the Hon'ble Court. Since long time in spite of Non-Bailable Warrent issued against you. It has been shown to the satisfaction of this Hon'ble Court that you have been absconding or is Concealing yourself to avoid the execution of the said warrent. Hence you are here by instruct to attend the Court on 25-08-2026. And submit your objections in person or through your advocate. Failing which you will be declared as a proclaimed offender by the Hon'ble the Court as provided for under the above section.
By order in the name of the Hon'ble Prl. Civil Judge (Junior Division) cum Judicial Magistrate of First Class at : Vijayawada..

Adjournament Date: 25-08-2026

Kurapati Anantha Babu
Polisetti Santha Ram, Advocates
Vijayawada. Cell: 98484 58237, 98662 24410

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

తుళ్లూరు: ఐనవోలులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, నాయకులు

పెదనందిపాడు: నాగులపాడులో కరపత్రాలు అందజేస్తున్న కూటమి నాయకులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఐనవోలులో నిర్వహించిన 'ఇంటింటికీ తెదేపా' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి సూపర్-6 పథకాల గురించి, అమలు తీరుపై గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామస్థులు పలు సమస్యలు తెలుపగా పరిష్కారానికి భరోసా ఇచ్చారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదనందిపాడు, న్యూస్‌టుడే: నాగులపాడులో మంగళవారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ తెదేపా బీసీ విభాగ అధ్యక్షుడు వెంకటరావు, నాయకులు మురళి, నాగబాబు, ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కొత్తమల్లాయపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'ఇంటింటికీ తెదేపా' కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామ ప్రసాద్ ప్రజలకు కూటమి ప్రభుత్వ విజయాలను వివరించారు. కార్యక్రమంలో కాసు పెంటారెడ్డి, గణేష్ రెడ్డి, వెంకట రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బోలే సాంబయ్య, కొటపాటి సదాశివరావు, శింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: మంచికలపూడిలో..

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మంచికలపూడిలో తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు రాము, నాయకులు యేమినేని కోటేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

చేనేత సమ్మేళనం జయప్రదం చేయండి

తుళ్లూరు, న్యూస్‌టుడే: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భాజపా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే చేనేత సమ్మేళనం, శోభాయాత్రను జయప్రదం చేయాలని తుళ్లూరు మండల భాజపా అధ్యక్షుడు నీరుకొండ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పెదపరిమిలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌లను ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు నాయకులు కంతేటి బ్రహ్మయ్య, పేరేచర్ల గోపి, సరిపూడి సాంబశివరావు, హేమ సుందర్ పాల్గొన్నారు.

ఒప్పంద అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకులు సచివాలయంలోని ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. యూజీసీ వేతనాలున్న వారికి మాత్రమే అవకాశం ఉందని చెప్పగా.. తమకు ఆ ప్రకారమే వేతనాలు ఇవ్వాలని కోరారు. క్రమబద్ధీకరణ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని కోన శశిధర్ అధ్యాపకులకు చెప్పారు. ముందు అధ్యాపకుల ఖాళీల భర్తీకి సహకరించాలని కోన శశిధర్ కోరినట్లు అధ్యాపకులు చెప్పారు. అధ్యాపకులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అనంతరం సచివాలయానికి వచ్చిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడుకు ఒప్పంద అధ్యాపకులు వినతి పత్రం అందించారు. అనంతరం విశ్వవిద్యాలయానికి వచ్చి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో విద్యార్థుల ప్రతిభ

బాలికలకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎన్‌సీసీ అధికారి తదితరులు

విద్యార్థులతో ఛైర్మన్ కోయి సుబ్బారావు తదితరులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: పేరేచర్ల ఇంటెల్ పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులకు మంగళవారం 'ఏ' ధ్రువపత్రాలు అందించారు. పదో ఆంధ్రా బాలికల బెటాలియన్ గుంటూరు ఏవో అవినాశిపట్నాల్ మాట్లాడుతూ ఆ పాఠశాల విద్యార్థులు ఎన్‌సీసీలో ప్రతిభ చూపి మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పాఠశాల డైరెక్టర్ కోనూరి జయకుమార్ మాట్లాడుతూ. . తమ విద్యార్థులు తమ్మిశెట్టి అమూల్య, చెరుకూరి వేద సాత్విక ఇద్దరూ ఎన్‌సీసీ కోటాలో ఐఐఐటీ కళాశాలలో సీటు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాణిజయకుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వింజనంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఎన్‌సీసీ ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. 25ఏ బెటాలియన్ ఎన్‌సీసీ సుబేదార్ మేజర్ ఎస్ఎం గులాబ్ ఎన్‌సీసీ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, సంచాలకులు హరిబాబు, ప్రిన్సిపల్ పి.బాబు, ఎం.నవీన్‌కుమార్, శిక్షకులు అబ్దుల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

నీరు ఇంకిపోయి.. నారు ఎండిపోయి..

వర్షాభావంతో వెద వరి పంట వెలవెల

పట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు, కాకుమాను మండలాల్లో విస్తరించిన కొమ్మమూరు కాలువ, అప్పాపురం ప్రధాన కాలువ ఆయకట్టుల్లోని సాగుచేస్తున్న వెద వరిపైరు వేసవిని తలపించేలా కాస్తున్న ఈ ఎండలకు ఎండిపోతున్నాయి. ఖరీఫ్ గడిచిపోతోందని సరైన రీతిలో వర్షాలు కురవకపోయిన కర్షకులు సుమారు పదివేల ఎకరాల్లో వెద వరిసాగు చేస్తున్నారు. ఇవి పిలకలు మొలుస్తున్న తరుణంలో ఎండల తీవ్రత వల్ల నారు ఎండిపోతుంది. రెండు నెలలుగా వర్షం ముసురు పట్టిన కురవలేదు. పిలకల దశలోనే వరి మొక్కలు నిలువున పొలంలో ఎండిపోవటంపై కర్షకులు ఆందోళన చెందుతున్నారు.

కొల్లిమర్ల సమీపంలో వరి నారు దుస్థితి

రూ.5 వేల అదనపు ఖర్చులు.. వరినారు పెరుగుదలకు వర్షాలు సరిపడా లేకపోవడంతో అన్నదాతలు ఎకరాకు రూ.5 వేలు చెల్లించి ఆయిల్ ఇంజిన్‌లతో పంటలను తడుపుతున్నారు. దాంతో ఇప్పటికే ఎకరాకు రూ.10 వేలు పెట్టుబడి పెట్టిన రైతులకు అదనంగా రూ.5 వేలు అవుతున్నాయి. వర్షాలు, సాగునీరు పంటలకు సంతృప్తికరంగా అందకపోవడంతో పైరులో కలుపు మొక్కలు ఎక్కువగా పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వట్టిచెరుకూరు, కాకుమాను మండలాల్లోని భూములు వరి పంటల సాగుకు మాత్రమే అనువుగా ఉంటాయి. అందువల్ల ఇతర ఆరుతడి పంటలు వేయడానికి కర్షకులు ఆసక్తి చూపడం లేదు. వర్షం నీటితో వరి మొక్క మొత్తం తడుస్తుంది. సాగునీరుతో కేవలం మొక్కల కింద భాగమే తడవటంతో పెరుగుదల, దిగుబడులు తగ్గుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

చెరువు పరిశీలన

పెదనందిపాడు: పెదనందిపాడులో అడుగంటిన చెరువు(సగ భాగం)ను గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ కల్యాణ్‌చక్రవర్తి పరిశీలించారు. చెరువును ఐటీసీ వారి సహకారంతో పరిశుభ్రం చేసి ఈనెల మూడో వారంలో కాలువలకు సరఫరా అయ్యే నీటితో నింపుతారన్నారు. మైక్రో ఫిల్టర్స్ కూడా మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెస్తారని తెలిపారు. పెదనందిపాడు, పెద్దవారిపాలెం మధ్య అప్పాపురం పైలెట్ వాటర్ ప్రాజెక్టుకు సంబంధించి పాడైపోయిన పైప్‌లైన్, పంప్‌హౌస్ పరిశీలించారు. డీఈ రమేష్, ఏఈ వినయ్‌కుమార్, ఎన్ఆర్ఐ విభాగ తెదేపా అధ్యక్షుడు వెంకట్, నాయకులు నాగరాజు, రాజారావు, మాజీ సర్పంచి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచండి

వట్టిచెరుకూరు: వట్టిచెరుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యుల చివరి సమావేశం మంగళవారం జరిగింది. ఎంపీపీ చిలకారాజ్యంతోపాటు ఎంపీటీసీలను ఎండీవో ఎలీషాబాబు, తహసీల్దారు రాజ్‌వ్‌కుమార్‌లు సన్మానించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. వర్షాలకు మురుగునీరు నిలిచి, దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ఉండేందుకు గ్రామాల్లో పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జలవనరులశాఖ(గుంటూరు ఛానల్) ఏఈ జాన్‌బాబు మాట్లాడుతూ కాలువలకు విడుదల చేసిన నీటిని చెరువులకు నింపి తాగునీటి అవసరాలకు వాడుకోవాలని సూచించారు.

టైరు పగిలి ఆటో బోల్తా

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: నుదురుపాడు శివారు అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో మంగళవారం తెల్లవారుజామున కోళ్లు తరలిస్తున్న ఆటో బోల్తా పడింది. నరసరావుపేట నుండి గుంటూరు వెళ్తున్న ఆటో టైరు పగిలిపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. డ్రైవరుకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ప్రాంగణ ఎంపికల్లో సత్తా

తుమ్మలపాలెం(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: తుమ్మలపాలెం సమీపంలోని శ్రీమిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో 4వ ఏడాది బీటెక్ విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 66 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ గోపికృష్ణ తెలిపారు. క్యూస్పైడర్ కంపెనీ సీఎస్ఈ, ఏఐ, డీఎస్, ఐటీ, ఈసీఈ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కిశోర్ కుమార్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఉపాధి కల్పనాధికారి విజయ్ కుమార్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల, కంపెనీ ప్రతినిధులు

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

బుడంపాడు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు గత నెల 29న రాత్రి బుడంపాడు శివారు పొగాకు గోడౌన్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అతడు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. అతడి వయస్సు 35-40 సంవత్సరాలు ఉంటాయని, ఆచూకీ కోసం 86888 31376, 86888 31607 నంబర్లలో సంప్రదించాలని నల్లపాడు సీఐ కోరారు.

ప్రకృతి వ్యవసాయం మేలు

మేడికొండూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తగ్గి రైతులకు మేలు జరుగుతుందని ఆ శాఖ జిల్లా ఎన్ఎఫ్ఏ (శిక్షణ) ఉమాదేవి పేర్కొన్నారు. సిరిపురంలో మంగళవారం ప్రకృతి సాగుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ.. పచ్చి రొట్ట సాగు (ఏపీఎండీఎస్) విధానం ద్వారా భూమి సారవంతంగా మారుతుందన్నారు. ద్రవ, ఘన జీవామృతం తయారీని వివరించారు. ఆ శాఖ సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు: సిరిపురంలో ద్రావకాల తయారీని వివరిస్తున్న ఉమాదేవి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయం పాటించి ఖర్చులు తగ్గించుకోవాలని ఏవో సుబ్రహ్మణ్యం సూచించారు. మండలంలోని పాలపర్రు, రాజుపాలేల్లో మంగళవారం జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని వివరించారు. పంట బీమా నమోదు చేసుకోవాలని చెప్పారు.

కవిరాజు స్మృతి వనం ఏర్పాటే లక్ష్యం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అమరావతిలో కవిరాజు త్రిపురనేని రామస్వామి స్మారకంగా స్మృతి వనం ఏర్పాటుకు తగు స్థలం కేటాయించాలని త్వరలో సీఎం చంద్రబాబును కోరనున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం తెనాలి కవిరాజా పార్కులోని వీజీకే భవనంలో నిర్వహించిన సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్తేవి రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. తెనాలి మున్సిపల్ ఛైర్మన్‌గా రామస్వామి ఎన్నికై 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తెనాలి బండ్‌పై ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు.

పాలకమండలి సభ్యులకు సన్మానం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు త్రిమూర్తిరావు, మురళీమోహన్, సుధాకర్‌లను దినసరి వేతన ఉద్యోగుల సంఘం నాయకులు సత్కరించారు. ప్రత